నేటి దినపత్రిక
# సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 26 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8



## మేడారం మహా జాతరలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం

జాతర విజయవంతనికి కృషి చేసిన ప్రతి ఉద్యోగికి ధన్యవాదాలు


పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



2 లో

### తల్లులు వన ప్రవేశం చేసిన తగ్గని

# భక్తుల రద్దీ



- మేడారం కు పోటెత్తిన భక్తులు
- జన ప్రవాహంలా
- మేడారంకు తరలివచ్చిన భక్తులు
- తిరుగు వారం వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం

ములుగు సూర్య, ప్రతినిధి, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్): తల్లులు వన ప్రవేశం చేసిన మేడారానికి భక్తుల రద్దీ తగ్గడం లేదు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ముగిసిన భక్తుల రద్దీ మాత్రం మిగతా 2లో..



# పదవుల పందేరం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: నామినేటెడ్ పదవుల రేసు మొదలైంది. లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున నూతన పాలక మండళ్ల ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగానే రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్‌లకు పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీల ఏర్పాటుకు రిజర్వేషన్లను ప్రకటించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మార్కెట్ పదవులపై నాయకులకు అశలు చిగురిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెట్ లపై పాలక వర్గాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల తో సంబంధిత శాఖ అధికారులు మిగతా 2లో..

- మార్కెట్ పదవులపై నజర్
- స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు సిఫార్స్ చేసిన వారికే అవకాశం
- ప్రయత్నాలు ముమ్మరం చేసిన అశావహులు
- మారనున్న రిజర్వేషన్లు


# ఎస్పీపై బీట్ అధికారి ఫిర్యాదు

### చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు విధులు బహిష్కరిస్తామని వివరణ

### ములుగు జిల్లా జూనియర్ అటవీ అధికారుల సంఘం వెల్లడి

ములుగు సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్): మేడారం జాతరలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ కుటుంబంపై ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం చేసిన భౌతిక దాడిని ములుగు జిల్లా అటవీ అధికారుల సంఘం తీవ్రంగా ఖౌండించింది. ఈ సందర్భంగా ములుగు జూనియర్ అటవీ అధికారుల సంఘం, ఎటూర్ నాగారం యూనిట్ సభ్యులు, బాధిత ఫారెస్ట్ బీట్ అధికారి శ్రీనివాస్ జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మేడారం జాతరలో భార్యతో కలిసి సమ్మక్క -సారలమ్మ ల దైవ దర్శనానికి మొక్కులు చెల్లించుకొని డ్యూటీ కి హాజరు కావాలని యూనిఫామ్ లో వెళ్లి, పోలీస్ శాఖ వారి అనుమతి తీసుకోని దర్శనానికి వెళ్ళు సమయంలో ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం దాడి చేసి కొట్టడం జరిగింది అని అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రోటోకాల్ వెహికల్ ని అడ్డగించి కొంతమేర ధ్వంసం చేయడం జరిగింది అని అన్నారు మిగతా 2లో..





# పదవుల పందేరం

మొదటి పేజీ తరువాయి..

రిజర్వేషన్‌లు ఖరారు చేసినట్లు తెలిసింది. నూతన కమిటీల పదవీ కాలం రెండు సంవత్స రరాలతో పాటు ఆరు నెలల చొప్పున రెండు సార్లు పదవీ కాలాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. అయితే జిల్లా లోని పరకాల, ఆత్మ కూర వ్యవసాయ మార్కెట్లు ఉండగా పరకాల ఓసి, ఆత్మకూరు ఓసి మహిళ గా రిజర్వేషన్ మారినట్లు సమాచారం. భూపాలపల్లి ఓసి జనరల్, కాటారం ఎస్సీ మహిళ, చిట్యాల ఓసి మహిళగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో మార్కెట్ రిజర్వేషన్ లను అధికారులు సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి


## స్థానిక ఎమ్మెల్యే సిఫార్స్ చేసిన వారినే...

స్థానిక ఎమ్మెల్యే సిఫార్స్ చేసిన వారిని ఇన్చార్జ్ మంత్రులు నియ మించే అవకాశం ఉంది. దీంతో అశావహులు ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రానున్న మార్చి నెలలో లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున నూతన పాలక మండళ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా పాలక మండళ్ల ఏర్పాటుకు రిజర్వేషన్ ఖరారు కావడంతో అశావహులు ఎమ్మెల్యేలు , మంత్రుల చట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎవరికి వారే తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## చిగురిస్తున్న అశలు...

రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్‌లకు పాత కమిటీలు రద్దు చేసి నూతన కమిటీల ఏర్పాటు కు రిజర్వేషన్ లను ప్రకటించడంతో పదవులపై నాయకులకు ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ మార్కెట్ చట్టం ప్రకారం 18 మంది సభ్యులతో పాలక వర్గం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిసింది . ఇందులో మార్కెట్ కమిటీ పరిధిలో ఉండే 12 మంది రైతులు ఉండాలని దీంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి కనీసం ఐదుగురు సభ్యులు ఉండాలి. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ , మహిళలు ఉండాలి. మార్కెట్ పరిధిలో లైసెన్స్ పొందిన వ్యాపారులు ఇద్దరు, సహకార సంఘాల నుంచి ఒకరు, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి, వ్యవసాయంతో పాటు అనుబంధ శాఖాధికారి ఒకరు, మార్కెట్ పరిధిలోని గ్రామ సర్పంచ్ , పురపాలక చైర్మన్ లలో ఒకరు సభ్యులుగా ఉంటారని ప్రతిపాదించారు. 18 మంది తో కూడిన పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే , ఇన్చార్జ్ మంత్రి అమోదంతో మార్కెటింగ్ శాఖ కు పంపిస్తారు. 12 మంది రైతుల్లో చైర్మన్, వైస్ చైర్మన్ లు ఉండాలి. దీంతో అశావహులు ఎవరికి వారే తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## మేడారం మహా జాతరలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం





తాడ్వాయి ఫిబ్రవరి 25 మెజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారల మ్మ మహా జాతరలో విధులు నిర్వర్తించి విజయవంతనికి కృషి చేసిన ప్రతి ఉద్యోగికి ధన్యవాదాలు అని రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం ఆమె అధికారుల కు మేడారం అమ్మవార్ల గద్దేల ప్రాంగణంలో మంత్రి సీతక్క చిరు సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ , జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు గోపాల్,డీఎస్పీ రవీందర్ లను శాలువా , మెమెంటో లతో మంత్రి సీతక్క ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన సమ్మక్క సార లమ్మ మహా జాతరను విజయవం తం చేయడానికి కృషి చేసిన ప్రతి ఉద్యోగి పనితీరు ప్రశంసనీయమని అన్నారు. జాతరలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఇతర జిల్లాల ఉద్యోగులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అహర్నిశలు కష్టపడ్డ 20 శాఖలకు చెందిన అధికారుల పనితీరు అభినందనీయం అని జాతరలో ఉద్యోగులు తమ అనుభవాన్ని ఒక లేఖ రూపంలో అందించాలని వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అదించడానికి మి సూచనలు సలహాలు పాటిస్తామని అన్నారు. వచ్చే జాతరలో శాశ్వత అభివృద్ధి పనులతో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. జాతర ముగిసిన అనంతరం కుడా భక్తుల రద్దీ కొనసాగుతుందని పారిశుధ్య పనులు మేడారం పరిసర ప్రాంతాల్లో నిరంతరం జరిగేలా చూడాలని అనంతరం జిల్లా అధికారులు మంత్రి సీతక్క ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి అలెం అప్పయ్య, పంచాయతీ అధికారి వెంకయ్య,దేవాదాయ శాఖ అధికారి రాజేందర్,స్థానిక రెవెన్యూ అధికారి రవీందర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లులు వన ప్రవేశం చేసిన తగ్గని

# భక్తుల రద్దీ



మొదటి పేజీ తరువాయి..

ఏ మాత్రం తగ్గలేదు. ఈనెల 21 నుండి 24 వరకు జరిగిన మేడారం జాతరకు కోటి 45 లక్షల మంది భక్తులు వచ్చినట్టు అధికారులు ప్రాథమికంగా అంచనాలు వేశారు. శనివారం తల్లుల వన ప్రవేశం చేయగా ఆదివారం సైతం భక్తజన ప్రవాహం మేడారం వైపు పరుగులు తీసింది. పలు ప్రైవేట్ వాహనాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం తరలివచ్చి తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం సుమారు పదివేలకు పైగా ప్రైవేట్ వాహనాల్లో భక్తులు మేడారం తరలివచ్చినట్టు సమాచారం. భక్తుల రద్దీ ఆదివారం





ఉదయం నుండి గంట గంటకు పెరుగుతూ వచ్చింది. ఈ క్రమంలో జంపన వాగులో పెద్ద ఎత్తున భక్తులు పుణ్య స్థానాలు చేశారు. గత కొన్ని రోజులుగా భక్తజన ప్రవాహం కొనసాగుతూనే ఉండగా ఆదివారం సైతం అదే రీతిలో భక్తులు మేడారం తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో జంపన వాగు నుండి గద్దెల వరకు మేడారంలోని అన్ని రహదారులు భక్తులతో నిండి పొగా భక్తజన సందోహంతో గద్దెలు నిండిపోయాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులను నియంత్రించేందుకు పోలీస్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వచ్చే బుధవారం తిరుగువారం వరకు భక్తుల కొనసాగే అవకాశం ఉంది.

# ఎస్సీపై బీట్ అధికారి ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి..

ఇట్టి విషయంపై జిల్లా ఫారెస్ట్ అధికారి ఫిర్యాదు చేయడం జరిగిందని ఇతర అధికారుల తో పాటు మంత్రికి సైతం ఫిర్యాదు చేయనున్నట్టు వారు వివరించారు. సదరు అధికా రిపై శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోగలరని లేని పక్షంలో న్యాయం జరిగే వరకూ విధులను బహిష్కరిస్తాము అని వారు జిల్లా అటవీ శాఖ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అటవీ అధికారుల సంఘం సర్కిల్ రిప్రెసెంటేటర్ సాంబు, ములుగు ఏటూరునాగారం యూనిట్ ప్రతినిధులు నరేందర్, శ్రీనివాస, కోటేశ్వర్, రాజేష్, శ్యామ్ సుందర్, లలితా కుమారి, దీప్ లాల్, రూప్సింగ్, రంజిత్, శేషుకుమార్, రాంప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న తొర్రూర్ జడ్పీటీసి

**ఎర్రబెల్లి ముఖ్య అనుచరుడు ఉద్యమ నేత**

**సామాజిక కార్యకర్త, యువకులలో, క్రేజీ ,ఉన్న క్రీడాకారుడు**

**మాదిగ సామాజిక వర్గం, బి. ఆర్. ఎస్. రాష్ట్ర నాయకులకు సుపరిచితుడు**

తొర్రూర్. ఫిబ్రవరి. 25.మేజర్. న్యూస్ (సూర్య): తోరూర్ పట్టణా నికి చెందిన సామాజిక కార్య కర్త మంగళంపల్లి శ్రీను సామాజిక సేవలో ప్రగతి శీనుగా తొర్రూర్ నియోజ కవర్గ ప్రజలకు గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు. .20, సం వత్సరములు ,విస్తృతంగా పనిచేసి, తెలంగాణ ,మలిదశ, పోరాటంలో ,తనదైన ముద్రను డివిజన్ ప్రాం తంలో వేసుకొని రాజకీయాలలో మాజీ మంత్రి







ఎర్రబెల్లి. దయాకర్ రావు, అండ తో తొర్రూర్ జెడ్. పి .టి సి. గాతొలి ప్రయత్నం లోనే విజయ దుందుభి మోగిచ్చినాడు .జెడ్పి.టి.సి..గా తన దైన ,ముద్ర వేసుకుంటూ. తనకున్న విస్తృత ప్రజా సంబంధాలతో దూసుకుపోతున్నాడు. ఎర్రబెల్లి. దయాకర్ రావు. ,,బి .ఆర్ .ఎస్ .పార్టీ ఏ కార్యక్రమం ,ఇచ్చిన సమర్ధవంతంగా ,దిగ్విజయం చేస్తూ తనదైన ముద్రను వేసుకున్నాడు. మహబూబాబాద్. జిల్లా. పరిషత్. లో జెడ్పి.టి.సి ఫ్లోర్ లీడర్ గా సమర్ధవంతంగా కార్యక్రమాలను, కార్యకర్తలకు, అండగా, ఉండి అందరి కష్ట నష్టాలను ,తీరుస్తూ, రాజకీయాలలో రాణిస్తున్నారు. గతంలో మహబూబాబాద్, జిల్లా బి.ఆర్.ఎస్ .పార్టీ అధ్యక్ష పదవికి పోటీపడ్డాడు కానీ చివరకు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ .కవిత.కు పార్టీ సువర్ణ అవకాశం ఇచ్చినది కావున ఈసారి వరంగల్, పార్లమెంట్. నియోజకవర్గం సామాజికపరంగా ,ఎస్సీ రిజర్వుడు స్థానం కాబట్టి పాలకుర్తి నియోజకవర్గం కు చెందిన మంగళపల్లి శ్రీనివాస్ టికెట్ ఆశిస్తున్నారు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ఘన్పూర్, వర్ధన్నపేట, ఎస్సీ రిజర్వుడు, స్థానాలు ..,వరంగల్, ఈస్ట్ ,,వరంగల్ వెస్ట్, ,పరకాల,, భూపాలపల్లి,, పాలకుర్తి ,,జనరల్ స్థానాలు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కార్యకర్తలతో ముఖ్య నాయకులతో ప్రజా సంబంధాలు కలిగిన మంగళపల్లి శ్రీనివాస్ కు టికెట్ వరించాలని శ్రీనివాస్ అభిమానులు కోరుకుంటున్నారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండ దండలతో యువ నేత బి .ఆర్. ఎస్ .పార్టీ, వర్కింగ్. ప్రెసిడెంట్. కే.టీ.ఆర్. సహకారంతో ,బి.ఆర్.ఎస్. టికెట్ సాధించి విజయం సాధించాలని ,కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నాడు.

## ఈనెల 27 వ తేదీన జిల్లా సీనియర్ కబడ్డీ పోటీల ఎంపికలు

కాటారం, ఫిబ్రవరి 25, మేజర్ సూర్య న్యూస్: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాటారం మండలం గంగారం గ్రామంలో గల తెలంగాణ క్రీడ మైదానంలో ఈనెల 27 వ తేదీన సీనియర్ పురుషుల జిల్లా జట్లకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పందుగ శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు చందుపట్ల కీర్తి రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జిల్లెల ఓదెలు యాదవ్ పత్రిక ప్రకటనలు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు వచ్చే 2 వ తేదీన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో నిర్వహించే 70వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. జిల్లా సీనియర్ కబడ్డీ ఎంపిక పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు పురుషులు 85 కేజీల లోపు వారికే అర్హత ఉంటుందన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డులతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 79890 51161, 99511 1 3831,7095627920,9666925225 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## జర్నలిస్టు శంకర్ పై దాడి హేయమైన చర్య

**దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలి**

**ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**



కాటారం, ఫిబ్రవరి 25, మేజర్ సూర్య న్యూస్: తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు శంకర్ పై కొంతమంది దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని దాడి చేసిన దుండగులని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కాటారం ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు.ఆదివారం కాటారం మండలకేంద్రంలో విలేకరుతో చిరంజీవి మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయమని అలాంటి జర్నలిస్టులపై దాడులు చేయడం ఎమ్మార్పిఎస్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.జర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిత్య పోరాటం చేస్తుంటారని కలం పై దాడి పిరికిపంద చర్య అని చిరంజీవి హెచ్చరించారు. దాడి చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షం లో ప్రభుత్వ వైఫల్యం గా పరిగణించబడుతుందని చిరంజీవి అన్నారు.

# పర్వతాల శివాలయం ఉత్సవాలను జయప్రదం చేయాలి

పర్వతగిరి (ఫిబ్రవరి 25) సూర్య న్యూస్: పర్వతగిరి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం నిర్మించిన పర్వతాల శివాలయం లో జరిగే ఉత్సవాలను జయ ప్రదం చేయాలని పర్వతాలయ శివాలయ ట్రస్ట్ చైర్మన్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయాన్ని దర్శించారు.రాబోయే శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని దేవాలయ కమిటీ సభ్యులను సూచించారు. గ్రామంలోని మండంలోని ప్రజలు పార్టీలకు అతీతంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం అయ్యేవిధంగా చూడాలన్నారు.

### తాడు గుంజుడు పోటీలు

పర్వతాల శివాలయం ఆధ్వర్యంలో శరీర దారుణ్యాన్ని పెంచే త్రాడు గుంజుడు పోటీలు మార్చి ఏడవ తారీఖున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 40 వేలు ద్వితీయ బహుమతిగా 30,000 తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు . గ్రామాల వారీగా పదిమందిని జట్టు సభ్యులుగా చేర్చుకుంటారు. మార్చి 8వ తారీఖున జరగబోయే శివరాత్రి సందర్భంగా పర్వతాల శివాలయం





ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రివర్యులు, ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తాడు గుంజుడు పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించారు. పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతి 40 వేలు రెండవ బహుమతి 30000 మూడవ బహుమతి 20000. నాలుగో బహుమతిగా 10,000 రూపాయలను ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాబోయే శివరాత్రి ఉత్సవాలను నిర్వహించుటకు గ్రామంలోని మండలంలోని ప్రముఖ వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేసుకొని విజయప్రదంగా నిర్వహించాలని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఆ తదుపరి ఉత్సవ కమిటీ సభ్యులు సంపెల్లి వెంకటేశ్వర్లు మరియు కొమురయ్య మాట్లాడుతూ సామూహిక అభిషేకాలు ఏకాదశ రుద్రాభిషేకము మరియు శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్ గౌడ్. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్ ఏకాంతం మనోహర్ బాసాని ఈశ్వర్ ఆలయ సిబ్బంది అశోక్ పుష్ప బొట్ల భాస్కర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: సామల ప్రశాంత్ (25) అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన మొగుళ్లపల్లి మండలంలోని బద్దంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సామల ప్రశాంత్ గత కొంతకాలంగా కండ నరాల బలహీనతల వలన తన కాళ్లు, చేతులు సరిగా పనిచేయలేకపోతున్నాయని, కానీ ఆదివారం ఉదయం సుమారు 10: 45 నిమిషాలకు తన ఇంటి వద్ద ఉన్న నల్ల నీళ్లు పట్టడానికి టబ్ దగ్గరికి వెళ్లి..ప్రమాదవశాత్తు టబ్ లోని నీటిలో పడి చనిపోయాడని, మృతుడి తల్లి సామల వనమాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ తెలిపారు.

# మేడారానికి తగ్గని భక్తులు








## జాతర ముగిసిన కొనసాగుతున్న మొక్కులు

తాడ్వాయి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి





అమ్మవారిని దర్శించుకున్నారు.ఈనెల 21 నుంచి 24 శనివారం వరకు జరిగిన మహా జాతర అనంతరం కూడా భక్తులు కొనసాగుతానే ఉన్నారు. జిల్లా యంత్రాం గం అప్రమత్తమై ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా బందోబస్తు కొనసాగిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. అమ్మవార్లకు పసుపు కుంకుమ సీరె,సారె,పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. భక్తులతో అమ్మవారి గద్దెలు కిటకిటలా డాయి. మేడారం పూర్తిగా జన సముద్రంగా మారింది.త్రాగునీరు, మరుగు దొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో భక్తులు




ఇబ్బందులకు గురయ్యారు. ప్రైవేటు వాహనాలలో భక్తులు రాకతో కొత్తూరు, ఊరట్టం,చిలకలగుట్ట ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి.తాడ్వాయి నుంచి మేడారం ,పస్ర మేడారం రోడ్లపై వాహనాలలో భారిగా తరలి వచ్చారు. ప్రధాన కూడళ్ళు పూర్తిగా భక్తులతో నిండిపోయి పోయాయి.

## జాతర నిర్వహణ సక్సెస్‌లో ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ సేవలు ప్రశంసనీయం



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య: ముల్కలపల్లి–మొగుళ్ళపల్లి మినీ మేడారం జాతర సక్సెస్ లో ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ సేవలు ప్రశంసనీయమని, విధి నిర్వహణలో ఆయన జాతర సజావుగా సాగేటట్లు చేసిన కృషి ఎనలేనిదని భక్తులు పేర్కొంటున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో..భక్తులు వనదేవతలైన శ్రీ సమ్మక్క–సారలమ్మను దర్శించుకునేందుకు చేసిన సేవలు మరువలేనివని, ఈనెల 21 నుంచి 24 వరకు జరిగిన మినీ మేడారం జాతరలో ఎలాంటి గొడవలు జరగకుండా..ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా..తగు జాగ్రత్తలను తీసుకొని పలువురి ప్రశంసలు అదునుకుంటున్నారు. ఆయన మినీ మేడారం జాతరను సక్సెస్ చేసిన తీరు పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ మాట్లాడారు. మినీ మేడారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులకు సహకరించిన భక్తజనానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## త్రైత సిద్ధాంత హిందూ జ్ఞాన, ధర్మ ప్రచారం



తొర్రూర్ .ఫిబ్రవరి 25.. మేజర్ న్యూస్. ( సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ, పరిధిలోగల ,దుబ్బ ,తండా ప్రాంతంలో, హిందు, త్రైత, సిద్ధాంత, ధర్మ ,సిద్ధాంతాలను, ఓం ,శ్రీ ,గురువే, నమః, శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ,ప్రబోధానంద, యోగీశ్వరుల ,వారి, ఆశీస్సులతో, గడపగడపకు, త్రైత, సిద్ధాంత ,భగవద్గీత, వచనాలను, తెలుపుతూ, గ్రంథములు ,కావలసినవారికి, ఇస్తూ, హిందూ, భక్తులు, ప్రచారం ,నిర్వహించినారు. ప్రబోధ ,సేవా ,సమితి ,హిందూ, జ్ఞాన ,వేదిక.. తొర్రూర్ శాఖ..



## హనుమకొండ జిల్లా జడ్జి కృష్ణమూర్తిని మర్యాదపూర్వక కలిసిన టియుడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టులు

హన్మకొండ టౌన్ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ కోర్టులో హనుమకొండ జిల్లా జడ్జీ ఎం కృష్ణమూర్తి తో జే ఉపేందర్ రావు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి తో పాటు హనుమకొండ అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యారవ శ్యాంసుందర్ రెడ్డి తో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టులు అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా ఆధ్వర్యంలో కలవడం జరిగింది. కలసి హన్మకొండ జిల్లా జడ్జి ఎం కృష్ణమూర్తి కి ఉర్దూ జర్నలిస్టుల తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అందులో సైన్ బోర్డులో ఇంగ్లీష్, తెలుగు లాగా ఉర్దూలో కూడా పేర్లు ఉండాలని కోరడం తో అందుకు జడ్జి ఎం కృష్ణమూర్తి సానుకులంగ స్పందించినారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా తోపాటు కార్యదర్శి ఎం ఎ నయీం, కోశాధికారి మహ్మద్ అమీర్ , సలహాదారులు వహీద్ గుల్షన్, ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షులు ఎండీ అక్రం, ఎండి మున్వర్, ఉప కార్యదర్శి రియాజుద్దీన్, ఆర్గనైగింగ్ సెక్రెటరీ యాహియ జబ్రీ ,సీనియర్ జర్నలిస్టులు హుస్సేన్ పాషా, ఎండి మోయిన్, ఎండీ కాదర్,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ డమ్‌లో వీడ్కోలు వేడుకలు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు వేడుకలను నిర్వహించారని పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య,అన్నం ఫౌండేషన్ వ్యస్థాపకులు అన్నం శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరు తమ వంతుగా ప్రతీ రోజు ఎక్కడో అక్కడ ఒక మొక్క నాటాలని లేకపోతే భవిష్యత్తులో ఆక్సీజన్ ని కొనుక్కునే పరిస్థితి వస్తుందని, మొక్కలు నాటడమే కాకుండా విధిగా కాపాడాలని పేర్కొన్నారు. బాల్య దశ నుండే మొక్కలను నాటడం తనకిష్టమని వనజీవి రామయ్య పేర్కొన్నారు. విద్యార్థులు తాము కోరుకున్న రంగంలో రాణించాలని, తద్వారా తమ తల్లిదండ్రుల కలలను సార్థకం చేయాలని కోరారు. అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి దశ నుండే సేవాగుణం అలవాటు చేసుకోవాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని, సమాజం కోసం తమవంతు భాధ్యత గా దేశం కోసం ఏదైనా ఒక మంచి పనిని చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో ప్రధాన వక్త పూర్ణిమ, ప్రకాష్ , లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ , పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయ మరమ్మతులకు విరాళం అందజేత

### మద్ది బుజ్జమ్మ వెంకటేశ్వర్లు



నెల్లికుదురు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయప్రాంగణంలో ప్రహరీ గోడ, మండపస్లాబ్ కోసం చేసే మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం మండల కేంద్రానికి చెందిన కీర్తి శేషులు మద్ది ఉప్పలయ్యగౌరమ్మ పులిసాయిలు పేర్ల మీదుగా మద్ది బుజ్జమ్మ వెంకటేశ్వర్లు 50116 లరూపాయలు విరాళం అందించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వెలుకుచివెంకటేశ్వర శర్మ, వెలుకుచిచంద్రప్రకాష్ శర్మ తెలిపారు. విరాళం అందించినందుకు బుజ్జమ్మ వెంకటేశ్వర్లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టణ సీఐ రమణమూర్తిని కలిసిన బీజేపీ శ్రేణులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ పట్టణ యువ మోర్చా నాయకులు, పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, బిజేపీ పట్టణ యువ మోర్చా నాయకులు పట్టణ సీఐ రమణ మూర్తి ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ , పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,పట్టణ ప్రధాన కార్యదర్శులు ఠాకూర్ విజయ్ సింగ్ ,సామల ప్రవీణ్ కుమార్, కోమండ్ల సప్తగిరి, చేను నరేష్, చొప్పరి రాజు, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలకు మెపా అమ్ముడుపోదు

### జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మెపా( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్రస్థాయిలో అనేక సంవత్సరాలనుండి ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తుందని మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ తెలిపారు. పట్టణం లోని డివిజన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెపా పేరును కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి జాతి ద్రోహులను ముదిరాజ్ బిడ్డలు తరిమికొట్టాలని ఆయన పిలునిచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి స్వప్రయోజనం పొందుతున్నారని, మెపా ఏనాడూ రాజకీయ నాయకులు, లేదా పార్టీలకు అమ్ముడు పోదనీ అన్నారు.డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి మాట్లాడుతూ డివిజన్ లో మెపా ని బలోపేతం చేస్తామని , మెపా విద్య, ఉద్యోగం, జాతి అభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి, పిట్టల కుమార్, చిరంజీవి, నిమ్మన బోయిన అశోక్,మహేందర్ ముదిరాజ్,శ్రీను,రమేష్, పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు



తాడ్వాయి ఫిబ్రవరి 25 మెజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మల మహా జాతరకు వచ్చిన భక్తుడు మాటేరు వాగులో శనివారం మునిగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.తండ్రి ఫిర్యాదు మేరకు గల్లంతైన విషయం స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ మలక్పేట్ ప్రాంతానికి చెందిన రోహిత్ లాల్ (21)అనే వ్యక్తి తన బంధువులతో కలిసి శనివారం మేడారం వచ్చారు. ఈ క్రమంలో చిలకలగుట్ట ప్రాంతం వెనుక అడవి ప్రాంతంలో దాదాపు ఐదు కిలోమీటర్ల లోపల గల మాటేరుతోగు వద్ద స్నానం కోసం నీళ్లలో దిగి మునిగి చనిపోయారు.అతని బామ్మర్ది వరుస అయిన యశ్వంత్ అనే వ్యక్తి కళ్ళ ఎదుట నీటిలో మునిగిపోయాడు. మృతుని తండ్రి మున్నాలాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని నాలుగు కిలోమీటర్ల మేర మృతదేహాన్ని పోలీసులు మోసుకొని వచ్చి మానవత్వాన్ని చాటుకొని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.అతనికి కూతురు,భార్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ములుగు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ సట్ల కిరణ్ సిబ్బంది సాంబయ్య,రమేష్ కిషోర్ రిషి తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ కేఆర్ నాగరాజు



పర్వతగిరి( ఫిబ్రవరి 25)సూర్య న్యూస్: తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల తో శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్ , వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ చోటు, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మాజీ టిపిసిసి కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరరావు,వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీ టికెట్ ఆశిస్తున్న యువకుడు భూక్య శోభన్ బాబు

## -37ఎల్ల వయస్సులోనే వ్యాపార వెత్తగా గుర్తింపు

## -మహబూబాబాద్ కు స్థానికుడు, పక్కా లోకల్

ఇనుగుర్తి ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ నుండి అనేక మంది సీట్లు ఆశీస్తున్న ఓ యువనేత పేరు హట్ టాఫిగా నిలుస్తుంది.డిల్లీ నుంచి మానుకోట గల్లీ వరకు ప్రజల నోళ్లలో నాలుతున్న ఆ యువనేత పేరే భూక్య శోభన్ బాబు.కాంగ్రెస్ వర్గాలలో ప్రస్తుతం చర్చలలో ఉన్న భూక్య శోభన్ బాబు మహబూబాబాద్ కు స్థానికుడు, పక్కా లోకల్ ఆమ్ ఆద్మీ పార్టీకి, తెలంగాణ కోశాధికారి, రెండు యెల్లుగా చూరుకైన నేత.37ఎల్ల వయస్సులోనే వ్యాపార వెత్తగా గుర్తింపు తెచ్చుకున్నాడు.భూక్య శోభన్ బాబు బలమైన కుటుంబ నేపథ్యం బలగం ఉన్న మాస్ లీడర్ కూడా మానుకోట పార్లమెంట్ సీటుకు పోటి పడుతున్న కాంగ్రెస్ నేతలతో పాటు భూక్య శోభన్ బాబు పేరు సైతం లోను,హస్తినలోను గట్టి సౌండ్ ఇస్తుందని చెబుతున్నారు. కాంగ్రెస్ లో చేరి ఎంపిగా పోటి చేస్తానని,డిల్లీ కాంగ్రెస్ సర్కిల్ లో చక్కెర్లు కోడుతుందటా,ఆమ్ ఆద్మీ నేతగా మానుకోట లో డోర్ టు డోర్ ప్రచారం చేశారు.లోక్ సభ పరిధిలోని అనేక పరిచయాలు ఉన్నాయి.జిల్లా రాష్ట్రస్థాయి లోనే కాదు,డిల్లీ కాంగ్రెస్ నేతలలోను సన్నిహిత సంబంధాలు ఉన్న నాయకుడు. కాంగ్రెస్ పార్టీ ఎంపి సీటు కోసం దాదాపు నలబై మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలకు మరింత ప్రతిష్టాత్మకంగా భావిస్తుం దటంతో గెలుపు గుర్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. మహబూబాబాద్ ఎస్టీ నియోజకవర్గం అయిన,కాంగ్రెస్ నిర్దేశించిన అన్ని పార మిటర్స్ కు భూక్య శోభన్ బాబు సరిపోతున్నట్లు రిపోరట్స్ వెల్లినట్లు సమాచారం.సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత తిరిగి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేసే అవకాశం ఉంది.కాని ఆమెకు సొంత పార్టీ నేతలతోనే పోసగని పరిస్థితి,మాజీ ఎమ్మెల్యే తో గత ఐద్దెల్ల కాలంలో ఎలాంటి గోడవలు జరిగాయో అంతా చూశారు.బిజెపి పార్టీ నుండి హుస్సేన్ నాయక్ బరిలో ఉంటారని ప్రచారం సాగుతుంది.ఇలా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకున్న తరువాత తమ దగ్గరికి వచ్చిన ఆప్లికేషన్ లను,కాంగ్రెస్ పార్టీ పరిశీలించిందట వాటి అన్నింటి కంటే పార్టీ నిర్వహించిన సర్వేల ద్వారా అందిన సర్వేలో భూక్య శోభన్ బాబు బయోడేటా మరింత మెరుగ్గా ఉందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు భావిస్తున్నారట, అందుకే శోభన్ బాబు ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించెందుకు తెరవెనుక జోరుగా ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంలో లోక్ సభ ఎన్నికల ఇంచార్జ్ గా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రత్యేక చోరవ తీసుకున్నట్లు సమాచారం.ఇక శోభన్



బాబు బయోడేటా విషయానికి వెలితే ఉస్మానియా క్యాంపస్‌లో ఇంజనీరింగ్ పట్టా తీసుకున్నాడు. బెంగళూర్ లోని ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేసిన విద్యవంతుడు.ఇప్పుడు భూక్య శోభన్ బాబుకు కలిసి వస్తాయని చెబుతున్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో వ్యాపార మెలుకోలు నేర్చుకున్నారు.మూడెల్ల పాటు ఐబిఎంలో సాప్ట్ వేర్ గా పనిచేశాడు.తరువాత ఒక కంపెనీ పెట్టి తక్కువ సమయంలో సక్సెస్ సాదించారు.వ్యాపార వెత్తగా స్థిరపడ్డ భూక్య శోభన్ బాబు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వ్యాపార వేత్తగా గిరిజన యువతను వ్యాపార వేత్తగా తీర్చిదిద్దేందుకు స్థానికంగా మంచి పేరు సంపాదించుకున్నారు.స్కూల్ పిల్లలను మోటివేట్ చేయడానికి ఇన్ ఫ్యాక్ట్ అనే బ్యానర్ పై చెప్పటిన కార్యక్రమాలు చాలా పాపులర్ అయ్యాయి.కోవిడ్ సమయంలో లక్షలాది మందికి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సేవలకు గుర్తింపుగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ నుండి బంజార రత్న అవార్డు తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ప్రజలకు సేవ చేయాలి,వారిని ఆదుకోవాలి అనే తపన లోక్ సభ ప్రజల్లో ఆయనకు చేరువ చేసింది.ఇవ్వని కాంగ్రెస్ అభ్యర్థిగా భూక్య శోభన్ బాబుకు కలిసి వచ్చే పరిస్థితి.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలో అనేక మంది యంగ్ స్టార్ కు సీటు ఇచ్చారు.గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు.

పార్టీలో అనేక మంది సీనియర్లు ఉన్నపటికి ఈ మధ్య ఎమ్మెల్సీ,రాజ్యసభ ఎంపికలో పద్దతి చూశాకా అందరికీ క్లారిటీ వస్తుంది.జన్నాల్లో గుర్తింపు,చూరుకుతనం,వివాద రహితుడైన లీడర్ చిక్కుతే వదులుకునేటట్లు లేదు కాంగ్రెస్ నాయకత్వం.భూక్య శోభన్ బాబు విషయంలో అదే జరుగుతుందని రాజకీయలకు సరికొత్త అడుగులు పడుతాయని అందరు విశ్వషిస్తున్నారు.

# వన ప్రేమికి ఔషధ మొక్కల బహుకరించిన వన ఉన్ సంరక్షకుడు, పర్యావరణ ప్రేమికుడు దాట్ల వెంకటేశ్వర్లు

కొత్తగూడ ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ (సూర్య): ఇల్లందు పట్టణానికి చెందిన సింగరేణి కాలరీస్ లో సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తున్న ,వన ఉన్ సంరక్షణకుడు,పర్యావరణ ప్రేమికుడు దాట్ల వెంకటేశ్వర్లు, ఒక పని నిమిత్తం ఇల్లందు పట్టణానికి వచ్చిన వన ప్రేమి, గ్రీన్ మ్యాన్ డాక్టర్ పులుసం సాంబయ్య ను వారి ఇంటికి సాదరంగా ఆహ్వానించి అతడి గార్డెన్ లోని ఇలాచి,మధు నాశిని (సుగర్ మొక్క), ఇన్సులిన్, కిడ్నీ లో రాళ్ళు కరిగించే రణ పాల,నొప్పులను తగ్గించే కాడ జేముడు, హస్తమ ను తగ్గించే అడ్డ రసం,దోమలను అరికట్టే లెమన్ గ్రాస్ మరియు లవ్ బరడ్స్ మొక్క, మొగిలి పువ్వు, బగార, తెల్ల ఈశ్వరి (సర్పక్షారి), హనుమాన్ సింధూరం విత్తనాలు,కరక్కా యలు ఇంక ఇండోర్ మొక్కలు అందజేసిన దాట్ల వెంకటేశ్వర్లు. మొక్కలు అందజేసిన, వెంకటేశ్వర్లకు వనప్రేమి డాక్టర్ పులుసం,సాంబయ్య ,హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ జేశారు.







# ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

## ఐజేయు జిల్లా నాయకులు గైని రమేష్



కాటారం, ఫిబ్రవరి 25, మేజర్ సూర్య న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి నియామకంపై భూపాల్ పల్లి జిల్లా ఐజేయు జిల్లా నాయకులు, కాటారం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గైని రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఇవ్వడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి కవితల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి శ్రీజ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కల్లెపు శ్రీజ గత వారం నేషనల్ సైన్స్ డే పోటీలలో పాల్గొని కవితల విభాగంలో వరంగల్ జిల్లా ప్రథమ స్థానాన్ని పొంది శనివారం జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంది. 33 జిల్లాల విద్యార్థులతో పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానం పొంది కన్సోలేషన్ బహుమతి పొందింది. ఈనెల 28న జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల చేత సన్మానం పొందనుంది. రాష్ట్రస్థాయి బహుమతి ప్రధాన కార్యక్రమం నేషనల్ సైన్స్ డే వేడుకలు వరంగల్ హంటర్ రోడ్ లోని రీజినల్ సైన్స్ సెంటర్ లో జరగనున్నాయి.కల్లెపు శ్రీజకు గైడ్ టీచర్ గా ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కొండి మాధవి, బయాలజీ స్కూల్ అసిస్టెంట్ సుందర్ వ్యవహరించారు. వీరికి పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయురాలు టి.జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు,ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, వి.మమత, టి.మురళి, పిఈటి రవీందర్ ,ఓ. కృష్ణ, కె.మోహన్ రావు,క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.

# కురవి వీరన్న ఆలయానికి రూ.6లక్షల విరాళం...!!



కురవి పిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ లో నివాసం ఉంటున్న మరిపెడ మండలంలోని వీరారం గ్రామానికి చెందిన డాక్టర్ కట్కూరి నరేందర్ రెడ్డి- డాక్టర్ గీత, అమెరికాలో వైద్యవృత్తిలో స్థిరపడిన వారి కుమారుడు, కోడలు డాక్టర్ వివేక్ రెడ్డి -డాక్టర్ ఇందిరా దేవి దంపతులు వారి కుటుంబసభ్యులతో కలిసివచ్చి కురవిలోని శ్రీవీరభద్రస్వామివారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.. అనంతరం ఆరులక్షల రూపాయలను కురవి శ్రీవీరభద్రస్వామివారి దేవాలయానికి విరాళంగా అందజేశారు. ఆలయంలో జరిగే అభివృద్ధి పనులకు తమవంతు సహాయంగా అందజేస్తున్నామని, స్వామివారి, అమ్మవారి కృప తమపైన ఉండాలని కోరుకున్నామని వారు తెలిపారు.. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కురవి మండల సర్పంచ్ లపోరం మాజీఅధ్యక్షులు వై సుధాకర్ రెడ్డి ఉన్నారు.

# పోలీస్ అధికారులు.. మీ సేవలకు సలాం

**ప్రాణాలకు తెగించి మునిగిపోయిన వ్యక్తి మృతదేహాన్ని వెలికి తీసిన అధికారులు**

**మృతదేహాన్ని రెండు కిలోమీటర్ల మేర మోసి కుటుంబ సభ్యులకు అప్పగింత**



ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్): విధి నిర్వహణలో కఠినంగా ఉండే కాకీలు కష్టాల్లో ఉన్నవారికి సాయం అందించేందుకు ప్రాణాలు లెక్క చేయకుండా సహాయం చేస్తారని ఈ సంఘటన రుజువు చేస్తుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ పట్టణానికి చెందిన రోహిత్ లాల్ (21) మేడారం జాతరకు వచ్చి చిలకలగుట్ట వెనుక భాగంలోని దయ్యాల మడుగు ప్రదేశంలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. సమాచారం అందుకున్న సిసిఎస్ సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ కిరణ్, కానిస్టేబుల్ శంకర్ ప్రాణాలకు తెగించి రెండు గంటలపాటు మృతదేహం కోసం ముమ్మరంగా గాలించి ఎట్టకేలకు మృతుడి శవాన్ని గుర్తించారు. సంఘటన స్థలానికి వాహనం వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రెండు కిలోమీటర్ల మేర స్వయంగా మోస్తూ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు చేసిన సాహసం, సహాయం ప్రతి ఒక్కరి అభినందనలు అందుకుంది. కాగా మృతదేహాన్ని అందుకున్న పోలీస్ అధికారులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఏదిఏమైనా పోలీస్ అధికారుల పనితీరు, కష్ట సమయంలో చూపిన మానవత్వం అందరి మన్ననలను అందుకుంది.

## పూరేడు గుట్ట సమ్మక్క జాతర ఆదాయం 4 లక్షల 68 వేలు



చిట్యాల, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: మండలంలోని వెంచరామి శివారులో ఇటీవల నిర్వహించిన పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.4, లక్షల 17 వేల 326, టెండర్ ద్వారా 51 వేలు మొత్తం నాలుగు 4,68,326/- రూపాయలు వచ్చిందని జాతర ఉత్సవ కమిటీ కమిటీ చైర్మన్ మల్లారపు మురళి తెలిపారు. ఆదివారం మండలంలోని వెంచరామి ప్రాథమిక పాఠశాలలో జాతర హుండీలను ఎండోమెంట్ అధికారి నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది సమక్షంలో లెక్కించారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు వేసిన ముడుపులను ఐదు హుండీలు నిండాయి. ఆదివారం ఐదు హుండి లను లెక్కించగా రూ.4,17,326/- ఆదాయం, జాతరలో వివిధ రకాల దుకాణాల టెండర్ ద్వారా రూ. 51 వేలు వచ్చినట్టు మొత్తం నాలుగు లక్షల 68 వేల 326 ఆదాయం వచ్చినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ మురళి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరభద్రుని ఆలయ కమిటీ చైర్మన్‌గా కొర్ను రవీందర్ రెడ్డి



కురవి పిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం రోజున కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహిస్తారు.సుమారు నెలరోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పాలకమండలి ఏర్పాటుకు దేవాదాయశాఖ నుండి నోటిఫికేషన్ రాక పోవడంతో ఉత్సవ కమిటీ ని ఏర్పాటు చేశారు.ఈ కమిటీ చైర్మన్ గా కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొర్ను రవీందర్ రెడ్డి నియమితు లైనట్లు విశ్వసనీయ సమాచారం.నెలాఖరు కల్లా ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయి.ఈ కమిటీ మార్చి 7 నుండి 22 వరకు కొనసాగనుంది.

# వెనుకబడ్డ మేదరి కుల అభివృద్ధికి అండగా ఉంటా



## పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : వెనుకబడ్డ మేదరి కుల అభివృద్ధికి అండగా ఉంటా అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్ రెడ్డి అన్నారు.మేదరి ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీహనంకొండ జిల్లా ఆధ్వర్యంలో మెదరి కుల మెగా వివాహ పరిచయ వేదిక కాకతీయ యూనివర్సిటీ రోడ్ రెడ్డి కాలనీ లోని శారదా గార్డెన్స్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వెనుకబడ్డ మేదరి కుల అభివృద్ధికై తాను ఎల్లవేళలా వెన్నంటి ఉండటంతో పాటు వారి అభివృద్ధికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు.మేదరి కులానికి స్థలం కేటాయించి ఒక సంఘ భవనాన్ని కూడా కట్టించే ఏర్పాటు చేస్తానని హామీ యిచ్చారు.మేదరి ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను వారు హర్షించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రతాపగిరి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన వివాహ పరిచయ వేదికకు మేదరి యువతీ యువకులు సుమారు 700మంది పాల్గొన్నారు. నాలుగు రాష్ట్రాల మేదరి కులస్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక నుండి150 మంది మేదరి వధూవరులు పేర్లు నమోదు చేయడం జరిగింది అని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దీకొండ సరిత, కోశాధికారి దండుగుడుం ఉపేందర్, ప్రచార కార్యదర్శి చందా రాజేందర్, స్వరాజ్యం,న్యాయ సలహాదారు దీకొండ సర్జుమోహన్దారి, సంఘం శాశ్వత ప్యారసాని బాలరాజు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు అలిపిరెడ్డి లచ్చయ్య , కే మురకృష్ణ , సిలువ కనకయ్య, వివిధ జిల్లా అధ్యక్షులు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధుర రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపేంద్ర పార్థివదేహానికి నివాళులర్పించిన యాదవ రెడ్డి



నెల్లికుదురు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్(సూర్య) మండలం లోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన జిల్లెల ఉపేంద్ర అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి ఆదివారంజిల్లెల ఉపేంద్ర స్వగృహంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె కుమారుడు సతీష్ ని ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఆయన వెంట మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,మాజీ ఎంపిటిసి గూగులోతు నరేష్,ప్రవీణ్,బ్రాహ్మణ కొత్తపెల్లి గౌడ సంఘంఅధ్యక్షులు పెరుమాండ్ల శంకర్,లింగమూర్తి, వెంకన్న ,యాకన్న, రావిరాల గ్రామ పార్టీ అధ్యక్షులుకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఅశోక్,పిఎసిఎస్ డైరెక్టర్ సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్టల మురళి,దర్శనం ప్రశాంత్, భీమయ్య, క్రాంతి కుమార్ ,మల్లికార్జున్, సందీప్, శ్రీనుతదితరులు ఉన్నారు.

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస రెడ్డి

**హర్షం వ్యక్తం చేసిన టీయు డబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోదాటి గోపాల కృష్ణ**



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ప్రజా పక్షం సంపాదకులు, ఐజెయూ జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి ని ఆది వారం ప్రభుత్వం నియమించినట్లు జీవో విడుదల చేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజా పక్షం జిల్లా స్టాఫర్ కోదాటి గోపాల కృష్ణ శ్రీనివాస రెడ్డి ఎన్నికవ్వడం పై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్ట్ ల పలు సమస్యలకు పరిష్కారం చూపెడతారనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

## జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలుగా నాగమణి



గార్ల ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలిగా మండల పరిధిలోని సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణిని నియామిస్తు ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు యలమంచలి వెంకటేశ్వరరావు నియమాక పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ మురళి మండల అధ్యక్షులు జశ్వంత్ ఠాగూర్ శ్రీను వీర్యా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల దాడి అమానుషం

### కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసమే బిఆర్ఎస్ నాయకుల పై దాడి

### ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష నాయకుల పై దాడి చేయడమేనా

### విచారణ చేసి బాధ్యులపై వెంటనే చర్యలు చేపట్టాలి

### బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్

### మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ : అగ్రం పహాడ్ జాతరలో తలెత్తిన చిన్న వివాదాన్ని సాకుగా చూపిస్తూ 12 మంది బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి విచక్షణ రహితంగా పరకాల ఏసీపి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్సై దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ ఉపముఖ్య మంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మేడారం తర్వాత పెద్ద జాతరైన అగ్రం పహాడు జాతరకు దర్శనం కోసం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్నానని ముందుగానే ఏసీపి, ఆలయ ఈవోకు సమాచారం ఇచ్చి వెళ్లిన అక్కడ ప్రధాన గేటు మూసివేశారు. దానితో ధర్మారెడ్డి తో ఉన్న పార్టీ కార్యకర్తలు మరికొంతమంది భక్తులు గేటు వద్దకు చేరి జై తెలంగాణ, జై చల్ల నినాదాలు చెయ్యగా అధికారులు వచ్చి గేటు ఓపెన్ చేశారు. అధికారులు గేటు ఓపెన్ చేయగానే మంది ఎక్కువగా ఉండటం చేత ఒకేసారి నెట్టుకుంటూ వెళ్లడం జరిగింది దానిని సాకుగా చూయించి అదే జాతరలో పనిచేస్తున్న కానిస్టేబుల్ చేత విధులకు ఆటంకం కలిగించారు అని ఆరోపిస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలు12 మందిపై 143, 149, 353 సెక్షన్ల కింద అక్రమ కేసులు బనాయించారని అన్నారు. అక్రమ కేసులు బనాయించడంతో పాటుగా తెల్లవారుజామున 12 మంది ఇండ్ల పైన దాడి చేసి దొంగలను ఈడ్చి కెళ్ళినట్టు ఈడ్చి కెళ్ళి హనుమకొండ లోని టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తీసుకువచ్చి బట్టలు విప్పించి దాడి చేశారని తెలిపారు. మునుపెన్నడు వినని విధంగా రోకలి బండలు ఎక్కిస్తూ ఒక్కొక్కరిని రెండు మూడు రౌండ్లు పిలుస్తూ దాడి చేశారని అన్నారు. ఇదే విషయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా 24 గంటలు సమయం ఇస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. సిపి మాటను గౌరవించి టైం ఇస్తున్నాం బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్ ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి పోలీస్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయించి దాడి చేయించడమేన అని ఆయన ప్రశ్నించారు. చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ జాతరలో జరిగిన చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని 12 మంది బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటుగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటములు సహజం



### గెలుపుకు పొంగి ఓటమికి కుంగే స్వభావం నాది కాదు

### భూపాలపల్లి నియోజకవర్గం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

టేకుమట్ల ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల బరిలో ఉన్న వ్యక్తులకు గెలుపు ఓటములు సహజమని, గెలిచిన,ఓడిన ప్రజాక్షేత్రంలోనే ఉంటానని, గెలిచినప్పుడు పొంగి ఓడినప్పుడు కుంగే స్వభావం నాది కాదని భూపాలపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని పి ఆర్ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ యస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకున్నారని, ప్రజల తీర్పును శిరసా వహిస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని, అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే కోసం ఆరు గ్యారంటీలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి అన్నారు. రాబోయే



పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యతతో ఉండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిమ్మకంటి సోమయ్యకు నివాళులర్పించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం

నెల్లికుదురు ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని నైనాల గ్రామానికి చెందిననాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీమండల అధ్యక్షులు నిమ్మ కంటి సోమయ్యఅనారోగ్యంతో మృతి చెందడంతో ఆది వారం నాయి బ్రాహ్మణసేవా సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్కుమ్మరి కుంట్ల మౌనేందర్ సోమయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చిప్రగాఢ సాను భూతి తెలిపారు.ఆయనతో పాటుగా మండల నాయకులుఎలకంటి గణేష్, దడగల చంద్రయ్య,కుమ్మరి కుంట్ల ఉప్పలయ్య,నాగవల్లి రవి,పరమేష్ ,వెలకంటి వెంకన్న,వెలకంటి శ్రీను,కుమ్మరికుంట్ల సోమయ్య,కుమ్మరి కుంట్ల రవి,మస్కపురి రమేష్,ఎడ్ల రమేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎస్కే షఫీక్



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎస్ కే షఫీక్ కు నియామక పత్రాన్ని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అందించారు. ఈ సందర్భంగా షఫిక్ మాట్లాడుతూ నా నియామకాన్ని సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ లకు ధన్యవాదాలు తెలుపుతూ యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిలు చిప్ప నాగ, మోటం రవికుమార్, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, గీరగాని రమేష్, డిష్ బాబా, బొంత రంజిత్, యూత్ ములుకల మనీష్, గోక వేదప్రకాష్, న్యాతని రాంప్రసాద్, చెన్నబోయిన సాయిశ్రావణ్ దాస్, కొత్తగట్టు ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్



టేకుమట్ల ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ సూర్య : మద్యం సేవించి వాహనాలు నడపరాదని టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ ఆదివారం అన్నారు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వాహనదారు లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ హెచ్చరించారు . ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని రామకిష్టాపూర్(టి) గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో పరీక్షలు నిర్వహించారు .అనంతరం వాహనదారులు ఉద్దేశించి ఎస్ఐ గట్ల సుధాకర్ మాట్లాడుతూ ద్విచక్ర,త్రి,చక్ర వాహన దారులు విధిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు,లైసెన్స్,హెల్మెట్, యూనిఫామ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహనాలు నడిపేటప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాల నడపాలని, సామర్థ్యాన్ని మించిన లోడును రవాణా చేయకూడదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టం పరిధిలో శిక్షర్హులు అవుతారని ఎస్ఐ సుధాకర్ అన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.